విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, నవంబర్ 2022

ఏడవ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర - నందికొట్కూరు : ఆల్ ఇండియా బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏడవ జాతీయ మాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా నాయకులు రఘురాం మూర్తి పిలుపునిచ్చారు. శనివారం నంది కొట్కూరు స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నందు పోస్టర్లు విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వ్యవసాయం తర్వాత అతిపెద్ద రెండవరంగం భవన నిర్మాణ రంగం అన్నారు. దేశ జనాభా 130 కోట్లు ఉంటే అందులో 40 మిలియన్లు నిర్మాణ రంగంలో పనిచేయు కార్మికులు ఉన్నట్లు భారతదేశ గణాంకాలు చెపుతున్నాయన్నారు. అయితే ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న భవన నిర్మాణ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒరగబెట్టింది ఏమీ లేదు అన్నారు. కార్మికుల సంక్షేమం కోసం 1996 లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో చట్టం చేసి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి వన్ పర్సెంట్ సెస్ వసూలు చేసి దాని ద్వారా వచ్చిన సొమ్ముతో నిధిని ఏర్పాటు చేసి భవన నిర్మాణ కార్మికులను ఆదుకునేందుకు తెలిపిందన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న మోడీ ప్రభుత్వం ఉన్న చట్టాలని ఊడ పీకేసి మనం పోరాటాల ద్వారా సాధించుకున్న 1996 చట్టాన్ని నాలుగు లేబర్ కోడ్లలో కలిపి వేసిందన్నారు. దీంతో కార్మికులకు తీవ్ర నష్టం కలుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ సంఘం ఏడవ జాతీయ మాసభలు రాష్ట్రంలో నవంబర్ 26 ,27, 28, తేదీలలో జరుగుతున్న మహాసభల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలపై చర్చించుకుని ముందుకు పోవడం జరుగుతుందన్నారు. కాబట్టి ఈ మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

గృహ నిర్మాణాల్లో పురోగతి పెంచాలి

విశాలాంధ్ర - ఉయ్యాలవాడ : గృహ నిర్మాణాల్లో పురోగతి పెంచేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందని ఆళ్లగడ్డ హౌసింగ్ డిఈ నాగరాజు అధికారులకు సూచించారు. శనివారం హౌసింగ్ డే కార్యక్రమంలో భాగంగా మండలంలోని అల్లూరు గ్రామంలో జగనన్న లేఔట్ కాలనీని మండల సమన్వయ కమిటీ అధికారులతో కలిసి పరిశీలిం చారు. ఈ కాలనీలో గృహాలు నిర్మించుకునేందుకు 23 మందికి ప్రభుత్వం పట్టాలు పంపిణీ చేసిందన్నారు. నిర్మాణాలు ఇప్పటివరకు చేపట్టక పోవడంతో లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి నిర్మాణం ప్రారంభించేలా అధి కారులు అవగాహన కల్పించారు. డిఈ మాట్లాడు తూ నియోజకవర్గంలో ఆరు మండలాల్లో 46 జగనన్న లేఔట్ కాలనీలలో 3244 మంది లబ్ధిదారులు ఎంపిక అయ్యారన్నారు. ప్రతి మండలంలో ఎంపీడీవో అధ్యక్షతన కమిటీ బృందం ఏర్పడి గృహ నిర్మాణాలు వేగవంతం చేసేందుకు ప్రతి శనివారం హౌసింగ్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు కావాల్సిన మౌలిక వసతులు నీటి సరఫరా, విద్యుత్, రహదారులు, ఇసుక, సిమెంట్, తదితర సామాగ్రిపై లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు జగనన్న కాలనీ లను సందర్శించడం జరుగుతుందని స్పష్టం చేశారు.

22న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ రాక

విశాలాంధ్ర-డోన్ : ఈ నెల 22న సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణ డోన్ కి రానున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు. శనివారం సీపీఐ కార్యాలయంలో మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు పాల్గొని మాట్లాడుతూ రుద్రాక్ష గుట్ట ఉద్యమంలో ఇల్లు లేని నిరుపేదలకు 2007 సంవత్సరంలో సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్థలాలు పంచిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు.అయితే వాటి పట్టాలు ఇవ్వమని అప్పుడున్నటువంటి కాంగ్రెస్, తెలుగుదేశం ఎమ్మెల్యేలను నమ్మించి మోసం చేశారని వారన్నారు. వారిద్దరూ మోసం చేశారని బుగ్గన మాకు అధికారం వస్తే కచ్చితంగా పట్టాలు ఇస్తానని హామీ ఇచ్చి అధికారం వచ్చిన తర్వాత పేద ప్రజలు వేసుకున్న బేస్ మట్టాలను అభివృద్ధి పేరుతో పోలీసులను అడ్డుపెట్టి తొలగించడం చాలా దుర్మార్గమన్నారు. ప్రధానంగా సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ ఆ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారని గుర్తు చేశారు. ఈనెల 22వ తేదీన రుద్రాక్ష గుట్ట లబ్ధిదారుల పట్ల మంత్రి బుగ్గన తీరును నిరసిస్తూ బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సభను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బాబు ఫక్రుద్దీన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కౌన్సిలర్ సుంకయ్య, కే రాధాకృష్ణ ,మండల కార్యదర్శి ఎస్ పులి శేఖర్,, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మోటా రాముడు, పట్టణ కార్యదర్శి నారాయణ,నాయకులు గౌండ భాష, కే ప్రభాకర్, మండల సహాయ కార్యదర్శులు వరదరాజులు, హుస్సేన్ పీరా, గ్రామ ల శాఖా కార్యదర్శులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కుకై ధరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - చాగలమర్రి : 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు తమ ఓటు హక్కుకై ధరఖాస్తు చేసుకోవాలని ఇన్చార్జ్ తహశీల్దారు విజయ్ కుమార్ తెలిపారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల శని,ఆది వారాల్లో ఓటు హక్కునమోదుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు.18 ఏళ్ళు నిండిన యువతి,యువకులు తమ ఓటు హక్కుకై ధరఖాస్తు చేసుకోవాలన్నారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఓట్ల కొత్త ము సాయిదా జాబితా ఉంచామని,ఓటు కల్గిన వారు ఏవైన మార్పులు,చేర్పుల కోసం,ఓటర్ల జాబితాలో తప్పొప్పులు సరిచేసుకొనే అవకాశం కల్పించామన్నారు.

శివనామ స్మరణతో మారుమోగుతున్న శ్రీశైలం

విశాలాంధ్ర - శ్రీశైలం : ప్రముఖ శైవ క్షేత్రంగా విరజిల్లు తున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాస చివరి రోజులు కావడంతో శ్రీశైలానికి భక్తులు పోటెత్తారు.

పవిత్ర పాతాళ గంగలోస్నానాలు ఆచరి ంచి స్వామి అమ్మవార్లను దర్శిం చుకుని తమ మొక్కులు తీర్చు కుంటున్నారు.కార్తీక మాసం కావడంతో అధిక సంఖ్యలో భక్తు లు కార్తీకదీపం వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారు. భక్తుల రద్దీకి అనుకూలంగా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సుమారు 50వేలకుమంది పైగాభక్తుల స్వామి అమ్మవార్లను దర్శించు కున్నారని అంచనా.

తూతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-కొత్తపల్లె : స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కుసుమలత అధ్యక్షతన శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా సాగింది. ఎంపీడీఓ మేరిఆయా శాఖల అధికారులు తమ నివేదికలు ప్రవేశ పెట్టాలని కోరగా ఆయా శాఖల అధికారులు తమ శాఖలు చేపట్టిన పనుల గురించి చదివి వినిపించారు. ఈ తతంగ మంతా గంటన్నర వ్యవధిలో ముగించారు. ప్రజల సమస్యలు,పరిష్కార మార్గాల గురించి చర్చించిన దాఖలా ల్లేవు. జెడ్పిటిసి సోముల సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ అధి కారుల తీరుపై మండి పడ్డారు. ఆయా శాఖల అధికారులు పార్టీల కతీతంగా పని చేయాలని, అలా కాకుండా ఇష్టానుసారంగా వ్యవహ రిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా శాఖల అధికారులు గ్రామాల్లో చేపట్టే కార్యక్రమాల గురించి ప్రజా ప్రతి నిధులతో చర్చిం చడం లేదన్నారు. ఇలా ఎవరికి వా రు ఉంటే అభివృద్ధి కుంటు పడు తుందన్నారు. ఒకవేళ రాజకీయాలు చేయాలనుకుంటే ఉద్యోగాలు మానే యాలని ఘాటుగా హెచ్చరించారు. చెంచు గూడేల్లో విద్యుత్ స్థంభాలు లేక చెంచులు ఇబ్బందు లు పడుతున్నారన్నారు. అలాగే గిరిజన పిల్లలకు కనీసం అక్షరాలు కూడా రాయలేక పోతున్నారంటే ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యా బోధన చేస్తున్నారో అర్థమౌతుందన్నారు.గృహ నిర్మాణ శాఖలో అవి నీతి, అక్రమాలు రాజ్యమేలున్నాయన్నారు.లబ్ధిదారులకు గృహాలు మంజూరు కాకపో యినా అయినట్లు ఆన్ లైన్లో చూపడంతో ఆం దోళన చెందుతున్నారని గుర్తు చేశారు. ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకోవాలని, లేకుంటే జిల్లా ఉన్నతాధి కారులకు ఫిర్యాదు చేస్తానని హెచ్చరించారు.సమావేశంలో గృహ నిర్మాణ శాఖ డిఈ ప్రభాకర్, ఐటీడీఏ ప్రత్యేకధి కారి కేజీ నాయక్, డీటీ మనోహర్,ఈఓఆర్డీ శ్రీనివాసులు నాయుడు, మెడికల్ ఆఫీసర్లు వినోద్ కుమార్, సౌజన్య, వ్యవసాయాధికారి మహేష్,ఎఫ్డిఓ భరత్ లాల్ నాయక్, మండల విద్యాధికారి శ్రీరాములు, వైస్ ఎంపీపీ సింగారం రంగా,చిమ్మె జయ మ్మ,ఎంఎం టీసీలు శివన్న,ముబీనాబేగం,బాలరాజు,అల్లి భాష, ఆయా గ్రామాల సర్పంచులు శోభలత,జామిలాబీ,చంద్రశేఖర్యాదవ్,మారెన్న,విజయ్కుమార్,నిత్య లక్ష్మిదేవి, కో-ఆప్షన్ మెంబర్ మహమ్మద్ గౌస్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో శనివారం భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 105వ జయంతి వేడుకలు గ్రంథాలయఅధికారి బాల తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈనెల 14 నుండి జరుగుతున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం భారతదేశ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయ ంతి వేడుకలు జరిగాయి.గ్రంథాలయ అధికారి బాల తిమ్మారెడ్డి, వెంకట సుబ్బయ్య, డాక్టర్ మద్దిలేటి, మ్యూజికల్ టీచర్ మాధవి లత, ఇంగ్లీష్ ట్రైలర్ లిఖిత లు కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పిం చారు. ఈ కార్యక్రమంలో బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

NANDYAL MUNICIPALITY
e-Procurement Tender Notice No. 35/2022-23E1, Dt.19-11-2022 and 36/2022-23/E1, Dt. 19-11-2022
15వ ఆర్థిక సంఘం నిధులు మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ.386.45 లక్షలతో 27 పనులు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండర్లు స్వీకరించబడును వివరములకు e-Procurement.gov.in నుండి పొందగలరు
sd/- C. Ravi Chandra Reddy, Commissioner, Nandyal Municipality

రాయలసీమ ద్రోహి చంద్రబాబు

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతున్న సీమద్రోహి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి విమర్శించారు.శనివారం మండల కేంద్రంలోని వైఎస్ఆర్ సీపీ కార్యా లయం నందు మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డితో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కర్నూల్ పర్యటనలో చంద్రబాబు ప్రజలను,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అసభ్య పదజాలలతో దూషించడం సరికాదన్నారు. వికేంద్రీకరణతో ఉత్త రాంధ్ర,కోస్తా, రాయలసీమ ప్రాంతాల అభివృద్ధికి సీఎం జగన్ పాటు పడు తుంటే, బాబు మాత్రం అమరావతి కేంద్రీకరణ కావాలంటూ ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. అధికార వికేంద్రీకరణకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబును సీమ ప్రజలు,విద్యార్థులు,లాయర్లు,నిలదీస్తుంటే వాటికి సమాధానం చెప్పలేక బాబు వారిని దద్దమ్మలు, పనికిమాలిన సన్యా సులు,తంతానని బెదిరించడం సరి కాదన్నారు. ప్రతిపక్ష నేతగా హుందాగా వ్యవహవించవలసిన ఆయనఅధికార దాహంతో రోజు రోజుకు దిగజారి మాట్లాడడం ఎంతవరకు సబబు అన్నారు.సీమ ప్రజల ఓట్లు కావాలి కానీ వారి అభివృద్ధి టీడిపికి పట్టదా అని ప్రశ్నించారు. సీఎం జగన్ అర్హులందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే, ఆ పథకాలన్నీ పనికిరానివని, మూర? మైనవని బాబు విమర్శిస్తూ శాపనార్థాలు పెట్టడం తన దిగజారిన తనానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ప్రజలపై,ముఖ్యమంత్రి జగన్ పై అసభ్య పదజాలం ఉపయోగించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, చంద్రబాబు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు ఎస్ వి కృష్ణారెడ్డి,సర్పంచులు లాయర్ మహేశ్వర్ రెడ్డి, నందిపాడు గురివిరెడ్డి, నాయకులుకే తిమ్మారెడ్డి, ఎర్రగుడి వెంకటేశ్వర్ రెడ్డి,మొబ్బు శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ జయ రామ కృష్ణ పాల్గొన్నారు.

పంట పొలాల పరిశీలన

విశాలాంధ్ర - అవుకు : మండల వ్యవసాయ అధి కారి ఈ.ప్రసాద్ రావు అవుకు,

చెన్నంపల్లె గ్రామా ల్లో సాగు చేసిన జొన్న శెనగ పంట ను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు మండలం లో రబీ కాలంలో జొన్న మరియు శెనగ పంటను ఎక్కువగా సాగు చేయడం జరిగిందని, ప్రస్తుతం జొన్న పంట దాదాపు రెండు నెలల పైరు దశలో ఉన్నదని తెలిపారు.జొన్న పంటను కత్తెర పురుగు ఆశించినట్లు గమనిం చడం జరిగిందని,పురుగు నివారణకు సస్య రక్షణా చర్యలు చేపట్టాలని, అందుకుగాను పురుగు ఉధృతి గమనించుటకు ఎకరాకు 6-10 లింగకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, మొదటి దశలో వేప నూనె 5 మిలి.లి నీటికి కలిపి లేదా తవుడు బెల్లంతో తయారు చేసిన విషపు ఎరను ఉపయోగించాలని తెలిపారు.పురుగు ఉధృతి అధికంగా ఉన్నచో రసాయనిక మందు లైన ఎమామెక్టిన్ బెంజొయేట్ 0.5 గ్రా. లీ నీటికి లేదా క్లోరాన్ట్రనిలిప్రోల్ 0.4 మి.లి లీ నీటికి లేదా లామ్డా సైహలోత్రిన్ 1 మి.లి లీ నీటికి కలిపి పిచికారి చేయా లని తెలిపారు. శెనగ పంట అధికంగా సాగు చేశారని ప్రస్తుతం పంట 25-30 రోజుల దశలో ఉన్నదని,పంటలో పురుగులు, తెగుళ్ల ఉధృతి తక్కువ ఉన్నదని, కొంతమేర ఎండు తెగులు గమనించడం జరిగిందని, నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా. లీ నీటికి లేదా కార్బెండిజెం 1గ్రా.లీ నీటికి కలిపి మొక్కల వేర్లు తడిచే విధంగా పిచికారి చేయాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సహాయకులు ఉమ దేవి,సింధియా, రాజేష్, పవన్ మరియు గ్రామ రైతులు రామ్నాథ్ రెడ్డి, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

రోగులకు పౌష్టిక ఆహారం పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : భారత్ టీబి ముక్తి అభియాన్ పథకంలో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నంద్యాల ఆధ్వర్యంలో 11 మంది టీబీ పేషెంట్లకు ఆరు నెలల పాటు పోషక ఆహారాన్ని అందజేయడం జరుగుతుందని రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. స్థానిక మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన క్షయవ్యాధి నివారణ అవగాహన కార్యక్రమంలో టిబి నంద్యాల జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సునీత ముఖ్య అతిథిగా హాజరై రెడ్ క్రాస్ సభ్యులు ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లను రెడ్ క్రాస్ సభ్యులు దాతలు భాస్కర్, సోహెల్, నాగరాజు, సుధాకర్ రెడ్డి, లక్ష్మీదేవి, హలీమాల సహకారంతో ఆరు నెలలపాటు టిబి డిపార్ట్మెంట్ వారు నిర్దేశించిన టీబీ ఉన్న వారికి వీరు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ట్రెజరర్ నాగేశ్వ రావు, కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష, సీనియర్ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, డిఎఫ్ఓ రాజు నాయక్, టీబి జిల్లా సూపర్వైజర్ జయరాంరెడ్డి, ఆశా వర్కర్లు, టీబి పేషెంట్లు, వారి బంధువులు పాల్గొన్నారు.

రూ.15 కోట్ల పనులలో... 15 వేలు మాత్రమే అవినీతి అంట..!

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : గత రెండు సంవత్సరాలు నుంచి నంద్యాల మండల పరిధిలో జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనుల నిధులపై శని వారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బహిరంగ సమావేశం ఎంపీడీవో భాస్కర్ ఆధ్వర్యం లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థిగా డ్రామా పీడిరామచంద్ర రెడ్డి, సోషల్ ఆడిట్ అధికారులు హాజరయ్యారు. మండల పరిధిలోని 20 గ్రామ పంచాయతీలలో గత రెండు సంవత్సరాలుగా 15 కోట్ల నిధులతో జరిగిన ఉపాధి పనుల పైన సోషల్ ఆడిట్ నిర్వహించడం జరిగింది. అయితే సుమారు16 కోట్ల నిధులలో కేవలం 15000 మాత్రమే అవినీతి జరిగిందని అధికారుకు డిఆర్పి సిబ్బంది తెలియజేయడంతో పై అధికారులు సంతృప్తి చెందారు.జిల్లాలోని ఉన్నతాధికారులు ఇప్పటికైనా గత రెండు సంవత్సరాల నుంచి జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ నిధులపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయాలని మండల ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా ఫీల్డ్ అసిస్టెంట్ లేన.....?

అవినీతికి కేరాఫ్ అడ్రస్లుగా గ్రామాల్లోని ఫీల్డ్ అసిస్టెంట్లు ముందుంటున్నారు...ఈ మధ్యకాలం లో ఆళ్లగడ్డ నియోజకవర్గం రుద్రవరం మండలం పరిధిలోని ఓ ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి చేశారని పై గ్రామ నాయకులు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేశా రు. దీంతో ఫీల్డ్ అసిస్టెం ట్ ఆస్తులపై తక్షణమే విచారించి సస్పెండ్ చేయ డం జరిగింది. ప్రభుత్వ నిధులపై జరిగిన ఉపాధి పనులపై విచారణ చేపట్టాలి... సిపిఐ డిమాండ్..! నంద్యాల మండలంలోని 20 గ్రామాలలో జరిగిన ఉపాధి పనులపై శనివారం జరిగిన బహిరంగ సామాజిక వేదికపై 2020 నుండి నేటి వరకు 2022 వరకు జరిగిన వివిధ ప్రభుత్వ జరిగిన నిధులపై విచారణ చేపట్టాలని నంద్యాల భారత కమ్యూనిసు పార్టీ జిల్లా కార్యదర్శి రంగ నాయుడు, సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ప్రజా సంఘాల నాయకులు మరియు ప్రజాభివృద్ధి కార్యక్రమం హాజరైన ప్రజలు కోరుచున్నారు. అవినీతికి పాల్పడిన అధికా రులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని పీడీ రామచంద్రారెడ్డి విలేకరులకు తెలిపారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర - బేతంచెర్ల రూరల్ : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో బాగంగా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 105వ జన్మదిన వేడుక లను పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో ఉపాధ్యా యుడు హరి కృష్ణ చేతుల మీదుగా పులామాలలు వేసి నివాళులర్పించారు. ముగ్గుల పోటీలు నిర్వ హించి, విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.గ్రంథాలయ అధి కారి మధు శేఖర్, టీచర్స్వెంకటరెడ్డి, నూర్అహ్మద్, వెంకట కృష్ణ, పాల్గొన్నారు.

శిరివెళ్ల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్, మరియు మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పలు రకాల క్రీడా పోటీలతో పాటు కవిత్వ పోటీలలను గ్రంథాలయ అధికారి సౌరెడ్డి శనివారం నిర్వహించారు. తెలుగు మాస్టర్ మా భాష,కే ఇబ్రహీం, చంద్ర లీల దేవి,సౌజన్య తదితర ఉపాధ్యాయులను పర్యవేక్షకులుగా నియమించి విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సంద ర్భంగా టాలెంట్ టెస్ట్, ఎస్సే రైటింగ్,మ్యూజిక్ చైర్, పలు రకాల పోటీ పరీక్షలతో పాటు క్రీడలను నిర్వహించారు.

చాగలమర్రి : గ్రామాలలోని గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగా రాలని గ్రంథాలయాధికారి రామచంద్రుడు తెలియ జేశారు. గ్రంథాలయ జాతీయ వారోత్సవాలలో స్థానిక ప్రధాన ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయ ప్రదర్శన కార్య క్రమాన్ని ఏర్పాటు చేసారు. భారతీ విద్యా మందిరం విద్యార్థులకు నృత ప్రదర్శన నిర్వహించారు. హెచ్ఎం ప్రసాద్,కాంతారావు, సిబ్బంది లాలయ్య పాల్గొన్నారు.

దుమ్ముతో బాధపడుతున్న ప్రజలు

విశాలాంధ్ర - నంద్యాల : నంద్యాల పట్టణ శివారు ప్రాంతాలైన నందమూరి నగర్, వైయస్సార్ నగర్ ప్రజలు దుమ్ముతో ఇబ్బందులు పడు తున్నారని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఐయుఎంఎల్ అధ్యక్షులు అక్బర్ ఖాన్, ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు భూమని శ్రీనివాసులు తెలిపారు. ఆ ప్రాంతంలో ప్రయాణం చేసే వాహనదారులు పాదచారులు అనేక ఇబ్బందులు పడు తున్నారని, ఈ దుమ్ము వల్ల అలర్జీ ఉన్నవారికి ఆరోగ్యం బాగా లేని వారికి ప్రమాదాలుగా మారే అవకాశాలు ఉన్నాయని సిపిఐ, ఐయు ఎమ్ఎల్ ఆధ్వర్యంలో పరిశీలించడం జరిగిందన్నారు. వెంటనే దుమ్ము రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

రేషన్ బియ్యం స్వాధీనం

విశాలాంధ్ర - బనగానపల్లె : అక్రమంగా రేషన్ బియ్యాన్ని లారీలో తరలి స్తుండ గా బనగానపల్లె పోలీసులు పట్టుకోవడం జరిగింది. మీరాపురం గ్రామ శివారులో లారీలో1100 క్వింటాళ్ల బియ్యంను బనగానపల్లెకు చెందిన శేషాద్రి తరలిస్తుండగా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసు తెలిపారు.

స్వచ్ఛమైన నీటిని అందించడమే జల్ జీవన్ లక్ష్యం

విశాలాంధ్ర - శిరివెళ్ల : ప్రతి ఇంటికి గ్రామీణ నీటిపారుదల శాఖ నుండి స్వచ్ఛమైన నీటిని అందించడమే జల్ జీవన్ పథకంలో యొక్క ముఖ్య ఉద్దేశం అని సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో గల జిల్లా పరిషత్ హై స్కూల్లో శనివారం జల్ జీవన్ పథకంపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ మందాల రాధిక శివారెడ్డి మాట్లాడుతూ గతంలో సురక్షితమైన తాగునీరు లేక తాగేనీటిలో ఆర్సెనిక్ ,ఫ్లోరైడ్, నైట్రేట్ వంటి ఆరోగ్యానికి హాని కలిగించే మూలకాలు, కాలుష్య కారకాలు ఉండేవనీ. ఇవి ప్రజలపై ముఖ్యంగా చిన్నారుల పై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతూ. డయేరియా లాంటి ప్రమాదకర వ్యాధులకు దారి తీసేవన్నారు. పిల్లలు మృత్యువాతపడ్డ సంఘటన ప్రభుత్వాలకు సవాలుగా మారడంతో నీటి వల్ల సంభవించే అనారోగ్య పరిస్థితులకు అడ్డుకట్ట వేసేందుకే కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ను తీసుకొచ్చిందనీ సర్పంచ్ పేర్కొన్నారు. జగనన్న గోరుముద్ద పథకాన్ని సర్పంచ్ తనిఖీ చేసి నాణ్యతకు,సుచి శుభ్రతకు, ప్రాధాన్యత నివ్వాలని సర్పంచ్ మందాల రాధికా శివారెడ్డి సూచించారు. సచివా లయ కార్యదర్శి వెంకట రాయుడు, వార్డు వాలంటరీలు రామాంజి, రమణ రసూల్ లక్ష్మి మరియు తిమ్మదాసు, సుధీర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు జల్జీవన్ ప్రతినిధులు పాల్గొన్నారు

విద్యా సంస్థల బంద్

విశాలాంధ్ర - చాగలమర్రి : కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకు వినతి పత్రాన్ని ఇచ్చే ందుకు వెళ్ళిన విద్యా ర్థి నేతలపై జరిగిన దాడికి నిరస నగా చాగలమర్రి మండ లంలో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసి నాయకుల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బందుకు పిలుపు నిచ్చారు.చాగలమర్రి పట్టణంలోని కళాశా లలు, ఉన్నత, ప్రాథమిక పాఠశాలల వద్దకు వెళ్ళి ప్రశాంత వాతావరణంలో శనివారం పాఠశాలలను మూయించి వేసారు.రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసి నాయకులు జయరాజ్,సుందర్,రవి,తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారిణిగా శ్రావణి నియామకం

విశాలాంధ్ర-రుద్రవరం : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో నూతన వైద్యాధి కారిణిగా శ్రావణిని ప్రభుత్వం నియమించింది. దీంతో ఆమె శనివారం బాధ్యతలు చేపట్టారు.ఆమె మాట్లా డుతూ ఇక్కడ వైద్యాధికారిణిగా విధులు నిర్వహిస్తున్న గాయత్రి బదిలీ కావడంతో ఆస్థానంలో ప్రభుత్వం నన్ను ఇక్కడ వైద్యాధి కారిణిగా నియమించిందన్నారు. ప్రజలకు మెరు గైన వైద్య సేవలను అందించడమే తమ కర్తవ్యమని ఆమె అన్నారు.

సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-నందికొట్కూరు : ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. శనివారం నందికొొట్కూరు పట్టణంలోని కోట వీధి సచివాలయ పరిధిలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నర సంవత్సరాల కాలంలో ప్రజలకు అందుతున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించి వారికి తెలియజేయడం జరిగింది.వార్డు కౌన్సిలర్ ఉం దవల్లి ధర్మారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ సుకర్మియా, మున్సి పల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బాని, సింగిల్ విండో అధ్యక్షులు సగినేల ఉసేన య్య,కమిషనర్కిషోర్, తహసిల్దార్ రాజశేఖర్బాబు,వైసిపి నాయకులు జాన్, తమ్మడపల్లివిక్టర్,భాస్కర్,అయ్యన్న,ఏసేపు,మల్యాలశంకరయ్య, పాల్గొన్నారు.

ఎర్ర గూడూరు సమీపంలో పెద్దపులి సంచారం

విశాలాంధ్ర - పాములపాడు : ఎర్రగడ్డ సమీపంలో శనివారం పులి ఆకు తోట నుండి కేజీ రోడ్డు దాటుతుండగా పాములపాడు కు చెందిన లాజర్ రోడ్డు చూసినట్టుగా తెలిపారు ఈ విషయం అటవీశాఖ అధికారులకు తెలియ గా వెలుగోడు అటవీశాఖ రేంజర్ శ్రీకాంత్, అటవీశాఖ సిబ్బంది సంఘటన స్థలాన్ని చేరుకొని పాదముద్రలను పరిశీలించారు, పాదముద్రికలను బట్టి పెద్ద పులినా చిరుతనా తేల్చనున్నారు, అంతవరకు గ్రామస్తులు సమీప ఫలా లకు వెళ్లేటప్పుడుజాగ్రత్తగాఉండాలనిఎవరికైనా కనిపించిన ఎడల సమాచార మీ వెంటనే తమకు చేరవేయాలని చదివేషాకు అధికారులు తెలిపారు.

కబడ్డీ విజేతలకు బహుమతుల పంపిణీ

విశాలాంధ్ర-వెలుగోడు : ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి 25 వేల ఆర్థిక సాయంతో వెలుగోడు పట్టణంలో ఉమ్మడి కర్నూల్, నంద్యాల జిల్లాల కబడ్డీ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో నేటితో ముగిసాయి. మొదటి విజేతగా వెలుగోడు జి.బి.ఎం హైస్కూల్,నాలుగవ విజేతగా వెలుగోడు లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ జట్టు 5,6,7,8 వ విజేతలుగా కోసిగి, తిమ్మాపురం, బండి ఆత్మకూరు, ఈర్నపాడు హైస్కూల్ విద్యార్థుల జట్లు గెలుపొందాయి. వీరికి దాతలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు మండల ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పు ల జైపాల్, వైఎస్ ఆర్ సిపి నాయకులు అంబాల ప్రభాకర్ రెడ్డి, జెడ్పిటిసి తనయుడు షంషీర్ అలీ,సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వర్ రెడ్డి, ఆర్ఎంపీ డాక్టర్ నాగ శేషులు, బృందావన్ స్కూల్ హెచ్ఎం ఫయాజ్ అలీ, లిటిల్ ఏంజెల్స్ హెచ్ఎం ఎం.ఎఫ్ ఇమ్మానియేల్, పిడి సురేష్ నాయుడు, రెండు ఉమ్మడి జిల్లాల పీడీలు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

మాజీ ముఖ్యమంత్రిని కలిసిన టిడిపి నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్ : అమరావతిలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర పార్టీ ఇంచార్జిలు, రాష్ట్ర నాయకుల ముఖ్య సమావేశానికి రాష్ట్ర పార్టీ ఆహ్వానం మేరకు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్, రాష్ట్ర హజ్ కమిటీ మాజీ చైర్మన్ మొమిన్ అహ్మద్ హుసేన్, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి, టీడీపీ రాష్ట్ర ట్రైనర్ మొమిన్ ముస్తఫా కలవడం జరిగింది.

మొక్కుబడి సాగిన సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర - పాములపాడు : ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల కేంద్రమైన పాములపాడు లో ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీపీ సరోజినీ వర్ధినియా అధ్యక్షతన ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమానికి ఎంపీడీవో నాగ శివ లీల డిప్యూటీ తాసిల్దార్ వెంకటరమణ పాల్గొన్నారు, ఈ సమావేశంలో పలువురు మండల అధికారులు సర్పంచులు ఎంపీటీసీలు సగం మంది గైర్హాజరయ్యారు కావడంతో సమావేశాన్ని మొక్కుబడిగా సాగిం చారు పలు శాఖల అధికారుల నిర్లక్ష్య లోకాన్ని ఎంపీడీవో సీరియస్గా ప్రశ్నించాలి వాలంటీర్లు, రైతు భరోసా సిబ్బంది మెట్రిక్ విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆమె తెలిపారు, అంతేకాకుండా ప్రధానమంత్రి ఆయుష్మాన్ కార్డు విషయంలో ఏఎన్ఎంలు నిర్లక్ష్యం వహిస్తూ సరైన సర్వే నిర్వహించడం లేదని తెలిపారు, హౌసింగ్ విషయములో పురోగతి లేదని త్వరగా లబ్ధిదారులు గృహాలు నిర్మించుకున్నట్లు చేయాలని హౌసింగ్ ఏఈ చూపించారు, ఎర్రగు డు సర్పంచ్ మంగమ్మగారి మాట్లాడుతూ ఎస్సీ కాలనీ విద్యుత్ ట్రాన్స్ఫారం పనిచేయకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫర్ లను ంచి వివాసన వెలువడటంతో చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అంతేకాకుండా ఎంపీటీసీ జీతాలు రావడంలేదని తెలిపారు. ఏఈలు, ఏపీఎం, ఏపీఓ, ఎంఈఓ, వైద్యాధికారులు, పసు వైద్యాధికారులు, వార్డెన్, పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 20, నవంబర్ 2022

ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టెందుకే మూడు రాజధానులు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : ప్రాంతాల మధ్యచిచ్చు పెట్టెం దుకే వైసీపీ నాయకులు మూడు రాజధానులు అంశం లేవనెత్తుతున్నారని, కర్నూలుజిల్లా అభివృద్ధిపై టీడీపీ చర్చకు సిద్దంగా ఉందని మీరు సిద్దమా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరరావుయాదవ్ అన్నారు. శనివారం టీడీపీకార్యాలయంలో టీడీపీ లీగల్ అడ్వైజర్ జగదీష్‌గౌడ్, తిరుపాల్, జేమ్స్, చంద్రకాంత్, మహేష్‌గౌడ్‌లతో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజుల నుండి జిల్లాలో చంద్రబాబు నాయుడు పర్యటనలో జనప్రభంజనం చూసి ఓర్చలేక వైసీపీ నేతలు కర్నూలులో అవాంతరాలు సృష్టించేందుకు ప్రయత్నం చేశారన్నారు. వైసీపీ నాయకులు మూడున్నర సంవత్సరాలలో జిల్లాకు ఏమిచేశారో చెప్పాలన్నారు. మానాయకుని పర్యటనను అడ్డుకుంటే మేము సహించమన్నారు. వైసీపీ నాయకులు దాడులకు పాల్పడితే ప్రతి దాడులకు చేస్తామని హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉండగా జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేస్తే పాదయాత్రలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా తమ నాయకుడు చర్యలు తసుకున్నారన్నారు. . రాష్ట్రం ఎన్ని సర్వేలు నిర్వహి ంచినా, వైసీపీ గ్రాఫ్ పడిపోయి నట్లు తెలడమే కాకుండా టీడీపీ అత్యంత ప్రజాధారణ ఉన్నట్లు రావడంతో జగన్‌మోహన్‌రెడ్డి ఓర్చలేక దాడులకు తెగబడు తున్నాడని వారు విమర్శించారు. చంద్ర బాబునాయుడు పర్యటనను విజయవంతం చేసిన ఇన్‌చార్జులకు టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు నాగేశ్వరరావు యాదవ్ కోరారు. ఈ సమావేశంలో బాబురావు, చంద్రకళాబాయి,సత్రం రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఏప్రిల్ వరకు సాగునీరు ఇవ్వాలి

విశాలాంధ్ర-దేవనకొండ : హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఏప్రిల్ చివరి వరకు రైతుల పంటపొలాలకు సాగునీరు ఇవ్వాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జగదీష్ ,సీపీఐ మండల సహాయకార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి,రైతుసంఘం మండల కార్యదర్శి శివశంకర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. అధికారులు, ప్రభుత్వం మధ్య సమన్వయ లోపంతో విరుద్ధ ప్రకటనలు చేస్తున్నారని,దాంతో రైతులకు అయోమయ పరిస్థితులు నెలకొ న్నాయన్నారు. అధికారులు జనవరి నెల వరకు మాత్రమే నీళ్లు వదులు తామని చెప్పడం తగదని ఏప్రిల్ చివరి దాఖా నీరంది ంచి రబీ రైతులను ఆదుకోవాలన్నారు. ఖరీఫ్‌లో పంటలు పండక నష్టపోవడం జరిగిందన్నారు. హంద్రీనీవా నీటిపై ఆశతో వేరు శనగ, ఇతర కూరగాయలు పంటలు సాగు చేశారని ఇప్పు డెమో అదికారులు నీటి విడుదలపై స్పష్టత లేకపోవడంతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పంటలు సాగు చేసిన రైతులకు ఏప్రిల్ నెలవరకు సాగునీరు ఇచ్చి నష్టపోకుండా చుడాల్సిన బాద్యత ప్రభుత్వానిదేనని వారు డిమాండ్ చేశారు.

టిడిపి నాయకులు ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు

విశాలాంధ్ర-కోడుమూరు : తెలుగుదేశం పార్టీని కొంతమంది తెలుగు దొంగల పార్టీ అన్నారు. అయితే ప్రస్తుతం మాజీ ముఖ్య మంత్రి, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఉక్రోశం,బాధతో మతిస్థిమితం కోల్పో యి మాట్లాడడం చూస్తుంటే టిడిపి అంటే తిట్లు, దూషణలు పచ్చి బూతుల పార్టీగా మార్చు కునే పరిస్థితి ఏర్పడిందని కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ(కుడా)చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక వైసీపీ కార్యాలయంలో జెడ్పిటిసి రఘునాథరెడ్డి తదితర వైసిపి నియోజకవర్గ స్థాయి నాయకు లతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కోట్ల హర్ష మాట్లాడుతూ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా కోడుమూరు, ఆదోని,ఎమ్మిగనూరు,కర్నూలు పట్టణాల్లో పర్యటిస్తూ మాట్లాడిన తీరు చూస్తుంటే జాలేస్తుందన్నారు. ఎందుకంటే రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి వైసీపీ విభాగం లోని విద్యార్థి సంఘాల నాయకులు 2014నుంచి 2019వరకు జిల్లాకు జరిగిన అన్యాయంపై ఎన్నోసార్లు పోరాటాలు చేసి కేసుల పాలు అవ్వడం కూడా జరిగిందని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే చంద్రబాబు నాయుడు మూడు రాజధానులకు మద్దతు ఇవ్వకుండా,వ్యతిరేకంగా మాట్లాడు తుంటే వేదనకు గురైన విద్యార్థి సంఘాలు బాధతో వ్యతిరేకించడం న్యాయం కాదా అని ప్రశ్నించారు. విద్యార్థుల పట్ల వీధి రౌడీల కంటే ఎక్కువగా ప్రవర్తించడం ఎంతవరకు సబబన్నారు. అందరికీ తెలుసు టిడిపి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఎన్ని రాచకాలు చేశారో,నేను రౌడీలకు రౌడీని అంటావు, గుండాలకు గుండానీ అంటావు,మీరు జిల్లా ఎస్పీని బట్టలిప్పి రమ్మని పిలిచెంత మతిస్థిమితం కోల్పోయిన మాటలు మాట్లాడేంత స్థాయికి దిగజారడం హాస్యాస్పదమన్నారు. డోన్ పట్టణంలో గోడ కూల్చివేయడం వెనక వాస్తవాలు తెలుసుకోకుండా కోడుమూరు రోడ్ షోలో నేను అధికారంలోకి వస్తే మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ఇల్లు కూలుస్తా అనడం అసందర్భోచితమన్నారు. వయసు రిత్యా 72 ఏళ్ల పైబడిన వయసులో ఉన్న మీరు ఆవేశానికి లోనై ఉక్రోషంతో మాట్లాడే వయసు కాదు. రాయలసీమ జిల్లాలలోని వాసిగా మీరు కర్నూలు న్యాయ రాజధానిని వ్యతిరేకిస్తే జిల్లాలో టిడిపికి పుట్టగతులు ఉండవన్నారు. సింగిల్ విండో కన్వీనర్ కృష్టారెడ్డి, వర్కురు మాజీ సర్పంచ్ ఈశ్వరరెడ్డి, కృష్ణాపురం సర్పంచ్ శ్రీని వాసరెడ్డి,కోడుమూరు మండల ఉపాధ్యక్షుడు విజయకుమార్‌రెడ్డి,రమేష్‌నాయుడు, ప్రవీణ్,కళ్యాణ్, రాంపురం శివరాముడు, నాగార్జున, లింగన్న, రాఘవేంద్ర, మాధులు, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం బాబుకు తగదు

విశాలాంధ్ర - కృష్ణగిరి : రెచ్చగొట్టే మాటలు మాట్లాడడం ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబుకు తగదని పత్తికొండ శాసనసభ్యులు కంగాటి శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో పాత్రికేయుల సమావేశం ఆమె నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ అభివృద్ధిలో పోటిపడాలి తప్ప భావోద్వేకంతో మాట్లాడిరాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టడం మంచిది కాద న్నారు. బాదుడే బాదుడే అంటూ కర్నూలు జిల్లాలో పర్యటించి నిన్ను నీవు కించపరుచుకున్నావు తప్ప సాధించినది ఏమీ లేదన్నారు. టిడిపి హాయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేక ప్రజలు నిన్ను ప్రతిపక్షంలో కూర్చోపెట్టిన సంగతి మర్చిపోవద న్నారు. లెక్కలేనన్ని హామీలు ఇచ్చావు ఒక్కటన్న నెరవేర్చవా ఎందుకు నీకురాజకీ యమని ఆమె ప్రశ్నించారు. మం డల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి కేశ సుభాషిని, సింగిల్ విండో అధ్యక్షులు బ్రహ్మానందరెడ్డి, మార్కెట్‌వైస్‌చైర్మన్ మాధవరావు, మండల కన్వీనర్ వెంకటరాముడు, పోతురెడ్డి, సుభాష్, రంగనాయకులు, శ్రీరాములు ఉన్నారు.

ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలి

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని డివిజన్ లోని ఆదోని రైల్వేస్టేషన్ ను గత పది సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం ఆదర్శ రైల్వే స్టేషన్ గా గుర్తింపు ఇవ్వడం జరిగిందని, ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని మాజీ శాసనసభ్యుడు రాయచోటి రామయ్య అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కరోన మహమ్మారి కారణంగా కొన్ని రైళ్ళను రద్దు చేయడంతో,కరోన తగ్గి పరిస్థితులు చక్కబడిన రద్దైన రైళ్ళను పునరుద్ధరించకపోవడం వల్ల రైల్వే శాఖకు ఆదాయం తగ్గడం జరిగింది అన్నారు. గుంతకల్ రైల్వే డివజన్ అధికారులు రద్దైన ఎక్స్ప్రెస్ మరియు పాసింజరు రైళ్ళను పునరుద్ధరించి ఆదోని రైల్వే స్టేషన్లో ఫ్లాట్ ఫామ్‌లులో వున్న డిస్ప్లే బోర్డ్ లను కొత్తవి ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.మహారాష్ట్రలోని జాల్నా నుండి - తిరుపతికి రైలు నంబర్ 07413-07414 కొత్త ఎక్స్ప్రెస్ రైళ్ళను ప్రారంభించడం కావున రైలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఆదోని రైల్వే స్టేషన్ మీదుగా వెళ్తున్న కొన్ని రైళ్ళను నిలపటం లేకపోవడం వల్ల మంత్రాలయం, గుంతకల్ రైల్వే స్టేషన్‌లో దిగి ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ఆదోని డివిజన్‌లోని ఆదోని, ఆలూరు,మంత్రాలయం,ఏమ్మిగనూర్,నియోజికవర్గాల రైలు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

హామీలను అమలు చేయడమే ధ్యేయం

విశాలాంధ్ర-కోసిగి : ఇచ్చిన హామీలను అమలు చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ,వైయస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను దాదాపు 95శాతం అమలు చేసిన ఘనత ఒక్క సియం జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శనివారం కోసిగి మండల పరిధిలోని చింతకుంట గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ యన్.పద్మ,మండల ఇంచార్జీ మురళీ మోహన్ రెడ్డితో కలిసి రెండో రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్ర మం నిర్వహించారు.ప్రతిగడపలో ప్రజలతో మమేకమై కలియ తిరుగుతూ సంక్షేమ ఫలాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది, వాలింటర్ల పనితీరును కూడా అడిగి తెలుసుకున్నారు. జగనన్న పాలనలోని రైతు భరోసా కేంద్రాల వ్యవస్థ ఇప్పటికే దేశంలోని మిగతా రాష్ట్రాల్లో అమలుకు చర్యలు తీసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం చింతకుంట గ్రామ సమీపాన ఉన్న గోవిందు పొలం నుంచి రంగప్ప గట్టు దగ్గర ఉన్న నీటి సంపువరకు 10లక్షల రూపాయలతో కోసిగి గ్రామానికి త్రాగునీరు పైపులైన్‌కు గ్రామ సర్పంచ్ కుమారి. అయ్యమ్మ ఆధ్వ ర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఇందులో కబడ్డీ, వాలీబాల్, మరియు క్రికెట్ క్రీడల్లో వ్యాయామ ఉపాధ్యాయులుసెలక్షన్స్ నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగుతుందన్నారు. అక్కడి నుంచి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రజల అకాంక్ష మేరకు మూడు రాజధానులని,కర్నూలు జిల్లాకు న్యాయ రాజధాని వస్తే బాబుకి జరిగే నష్టం ఏమిటో అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబు నాయుడు రాయలసీమ ప్రాంత వాసి అయి ఉండి న్యాయ రాజధానిని వ్యతిరేకించడం సిగ్గు చేటని, బాబు మూడు రాజధా నులకు మద్దతు ఇవ్వాలన్నారు. మూడు రాజధానులకు మద్దతు ఇవ్వకపోతే బాబు ప్రజలే బుద్ధి చెబు తారని మండిపడ్డారు. ఎంపిడివో రాజేంద్ర ప్రసాద్,కోసిగి ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ మాన్వి లక్ష్మి, మండల కన్వీనర్ బెట్టన్న గౌడ్,నాడిగేని.నరసింహులు, జగదీష్ స్వామి, మాణిక్ రాజ్, నాడిగేనీ నాగరాజు, సచివాల సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble Principal District Judge,Kadapa
M.V.O.P.No. 44/2022
Ganuga Ashok Kumar @ Ashok
... Petitioner
//Vs//
Shaik Moulali, S/o Ismail, Major, Muslim, Lorry Owner bearing No. A.P.21-T-T-2499, R/o D.No. 7-124-17-19-1, Bhagavan Nagar, Kallur Mandal, Kurnool District.
... Respondent No.1
NOTICE
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా వాదికి, ప్రతివాది యొక్క లారీ ఆక్సిడెంట్‌లో కలిగిన గాయములకు గాను వాది, పై ప్రతివాదిపైన దాఖలు చేసిన పిటీషను వాయిదా 14.12.2022వ తేదీన ఉన్నది. కావున పై ప్రతివాది 14.12.2022వ తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు నందు వకీలు ద్వారా గాని, లేదా ఖుద్దున గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడును.
ఇట్లు
పి. శ్రీకాంత్‌రెడ్డి
అడ్వకేట్, కడప

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి

విశాలాంధ్ర-కర్నూలు రూరల్ : భారతమాత ముద్దుబిడ్డ ఇందిరాగాంధీ అనీ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం. సుధాకర్ బాబు ఆమె సేవలను కొనియాడారు. ఇందిరా గాంధీ దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిందని, భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూకి కుమార్తెగా భారత తొలి మహిళా ప్రధానిగా ఇందిరాగాంధీ భావితరాల కోసం నిస్వార్థ సేవలు అందించి వీరవనిత అన్నారు. అడుగడుగునా కష్టాలు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజా సేవకు తన జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి ఇందిరాగాంధి అని, మాతృదేశ సేవలో తన ప్రతి రక్తపుబొట్టు తరిస్తుందని చెప్పి దేశం కోసం ప్రాణాలను త్యాగం చేశారని కొని యాడారు. ఆమె ప్రధానిగా ఉన్నప్పుడు బ్యాంకుల జాతీయాకరణతో రైతులు, చిన్న పరిశ్రమలు, పేదలకు ఎంతో మేలు కలిగించారని రాజ భరణాల రద్దు, ఇరవై సూత్రాల ఆర్థిక ప్రణాళిక, సర్కారియా కమిషన్ ఏర్పాటు, అంటరానితనం నిర్మూలన మొదలగువాటితోఎన్నో ప్రయోజనాలు పేదప్రజలకు లభించాయని తెలిపారు. అలాగే ఇందిరాగాంధీ పుట్టినరోజును బంగ్లాదేశ్ విమోచన దినంగా జరుపు కుంటున్నట్లు చేశారు. 1971పూర్వం పాకిస్తాన్ సైనికులు పాకిస్థాన్ ప్రజలు బెంగాలి పౌరులు మహిళలు విద్యార్థుల పై హత్యలు అత్యాచారాలు చేసి హింసించే వారని పాకిస్థానీయుల అకృత్యాలను భరించలేక బెంగాలీ శరణార్థులు మనదేశంలో తలదాచుకుంటే కోటి మందికి ఆశ్రయం కల్పించిన ఘనత ఇందిరాగాంధీకే దక్కుతుంది అన్నారు. 1971సంవత్సరం సైనికచర్య ద్వారా అత్యంత నైపుణ్యంతో చాకచక్యంగా భారత వైమానిక బలగాలు పాక్ సైన్యాన్ని యుద్ధంలో మట్టికరిపించి బంగ్లాదేశీయులకు స్వేచ్ఛ,స్వాతంత్ర్యాలు కల్పించిన ఘనతఇందిరా గాంధీకే దక్కుతుందని.పరదేశంపై సైనిక చర్య అవసరమా అని ఒక విలేఖరి అడిగిన ప్రశ్నకు ఇందిరాగాంధీ సమాధానమిస్తూ మాఇంటి ఆడ పడుచులే కాదు పక్కింటి ఆడపిల్లలకు అన్యాయంజరిగితే చూస్తూ ఊరుకోనని సమాధానమిచ్చిన ధైర్యశాలి, వీరవనితఇందిరాగాంధీ అని ఆమె సేవలను కొనియాడారు. ముందుగా పార్టీ కార్యాలయంలో దేశ తొలి మహిళ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ 105 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక రాజవిహార్ సెంటర్ నందలి మాజీ ప్రధాని ఇందిరాగాంధి కాంస్య విగ్రహమునకు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి దామోదరం రాధాకృష్ణ ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు బి బతుకన్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు పోతుల శేఖర్ యస్సిసెల్ డబ్బ్యా సత్యరాజు సిటీ మైనార్టీ సెల్ చైర్మన్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు శివానంద్ ఏ రాజేంద్రప్రసాద్ బివి సుబ్రమణ్యం మద్దిలేటి గిరి కేశవరెడ్డి దేవదాసు మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కే వెంకటలక్ష్మి మద్దమ్మ ఎల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

ఆర్థిక ప్రయోజనాలపై తాత్సారం తగదు

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రభుత్వ ఉద్యోగులకు హక్కుగా రావాల్సిన ఆర్థిక ప్రయోజనాల మంజూరులో తాత్సారం చేయడం తగదని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బంగి శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక బి.క్యాంపు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది నవంబర్ నెలలో సంపాదిత సెలవు బిల్లులు పాస్ అయినప్పటికీ ఇంకా ఉద్యోగుల ఖాతాలో జమ చేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.మెడికల్ బిల్లులు,ఏపీ జీఎల్ఐ,జిపిఎఫ్ తదితర బిల్లుల బకాయిలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారన్నారు.ఇదే విధానం కొనసాగితే ఉద్యోగుల్లో మరింత అసంతృప్తి పెరిగి ఆందోళనలు తీవ్రరూపం దాల్చే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట రమణ,జిల్లా వైస్ ప్రెసిడెంట్ సుదర్శన్ రెడ్డి,సిటీ కార్యదర్శి చెన్న క్రిష్ణలు పాల్గొన్నారు.

గృహ ప్రవేశాలు చేసేలా ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : డిసెంబర్ 21వ తేది నాటికి గృహ ప్రవేశా లు చేసేలా వివిధ దశల్లో ఉన్న ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వ రరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఆలూరు మండల శివారులోని నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా జగనన్న కాలనీ లే అవుట్‌లో జరుగుతున్న ఇళ్ళ నిర్మాణాల పురోగతిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆలూరు మండల శివారు లోని జగనన్న కాలనీ లేఅవుట్ లో 31 ఇళ్లు మంజూరు కాగా వాటిలో 16 ఇళ్లు మొదలు పెట్టారని, ఇంకా 15 ఇళ్లు లబ్దిదారులు ఎందుకు మొదలుపెట్టలేదని జిల్లా కలెక్టర్ ఆలూరు ఇంఛార్జి తహశీల్దార్ మల్లికార్జున, సచివా లయ ఇంజనీరింగ్ సిబ్బందిని ప్రశ్నించారు.. వారు స్పందిస్తూ ఆ 15 ఇళ్లకు సంబంధించి ఒంటరి మహిళలు మరియు వృద్దులు కావడం వల్ల కట్టుకోలేక పోతున్నారని జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంటనే స్పందించి ఇసుక, సిమెంట్, స్టీల్ అన్నీ అందుబాటులో ఉన్నాయని, ఎవ్వరినైన మేస్త్రి ని మాట్లాడి ఇళ్లు నిర్మించాలని సూచించారు..మేస్త్రికి అకౌంట్ ఓపెన్ చేయించి, లబ్దిదారులతో మ్యాపింగ్ చేయించాలని, వారం రోజులోపు ఈ 15 ఇళ్లను మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆర్‌డబ్ల్యుఎస్ డిఇని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆలూరు ఇంఛార్జి తహసీల్దార్ మల్లికార్జున, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష రజతోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కర్నూలు బళ్లారి చౌరస్తా : కర్నూలు జిల్లా వెల్దుర్తి జాతీయ రహదారి ప్రక్కన హనుమాన్ జంక్షన్‌లో శనివారం రామ భక్త హనుమాన్ దీక్ష రజతోత్సవం వేడుకలు గురు స్వామి రామాంజనేయులు ఆధ్వర్యంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈసందర్భంగా లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణము,లోకకళ్యాణార్థం విశేష శాంతి హెామం,అన్నమాచార్య సంకీర్తనలు,హనుమద్వ్రతం,సువర్చలాసమేత శ్రీ హనుమాన్ విశేషార్చనలు,హనుమాన్ శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు నందిరెడ్డి సాయిరెడ్డి మాట్లాడుతూ హిందూ ధర్మ పరి రక్షణలో హిందువులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమ ంలో విశ్వహిందూ పరిషత్తు రాష్ట్ర కార్యదర్శి కాకర్ల రాముడు, వీరబ్రహ్మేంద్ర స్వామి 8వ తరం వారసులు వీరంభట్లయ్య స్వామి, సద్గురు నాగలింగేశ్వర శివాచార్య శివ జీవైక్యమఠం పీఠాధిపతులు యల్లప్ప స్వామి, శ్రీ లలితా పీఠం పీఠాధిపతులు గురు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, కె.వి. సుబ్బారెడ్డి, కసాపురం నెట్టి కంటి ఆంజనేయ స్వామి ఆలయ ధర్మ కర్తల మండలి సభ్యులు రామా ంజనేయులు, జి.ప్రసాద్, త్యాగ రాజు, గోడల హనుమంతరాయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి భీమలిం గేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు పూడూరు నాగేశ్వరమ్మ లక్ష్మిరెడ్డి, కొల్లూరు రాధాకృష్ణ మూర్తి, కె.ఇంద్రావతమ్మ, కామధేను గోశాల వ్యవస్థాపక అధ్యక్షులు బి. శ్రీరాములు, వైద్యం గిడ్డయ్య సాహితీసేవ సమితి అధ్యక్షులు వైద్యం రామానాయుడు, డాక్టర్ రఘునాథ రెడ్డి ఆయా గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు, హనుమాన్ దీక్ష స్వాములు, అయ్యప్ప దీక్షా స్వాములు, పాల్గొన్నారు.

పొలంబడిపై శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : మంచి యాజమాన్య పద్ధతుల పొలంబడి కార్యక్రమంపై వ్యవసాయ,ఉద్యాన సహాయకులకు శనివారం ఎంపీడీ వో సమావేశ హాల్లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుండి సహాయ వ్యవసాయకులు అరుణ కుమారి వెంకటేశ్వర్లు వ్యవసాయ అధికారి శశిధర్ రెడ్డి కెవికె శాస్త్రవేత్త రమేష్ నాయక్ ఏపీ సీడ్స్ సర్టిఫికెట్ ఆఫీసర్ సునీల్ కుమార్ రెడ్డి పలువురు పాల్గొని వేరుశనగ పత్తి మొదలగు పంటలపై యాజమాన్య పద్ధతులు కీటకాలపై సుదీర్ఘంగా అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి శిక్షణ ఇచ్చారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితు లను దృష్టిలో ఉంచుకొని తెగులు నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అప్పుడే అనుకున్నంత మేర వ్యవసాయ అధిక ఉత్పత్తులు సాధ్యమవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో ఆదోని పెద్దకడబూరు కోసిగి కౌతాళం మండలాల వ్యవసాయ సహాయకులు హాజరయ్యారు.

పైప్‌లైన్ పనుల పరిశీలన

విశాలాంధ్ర-మద్దికెర : మండల కేంద్రమైన మద్దికేర గ్రామంలో జరుగుతున్న పైప్లైన్ పనులను శనివారం ఎంపీడీవో నరసింహా మూర్తి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికేర గ్రామంలో నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు రూ. 2.50 లక్షలతో పనులను చేపట్టమన్నారు. మద్దమ్మ కుంట సమీపంలో ఉన్న నంద్యాల నీటి పథకం వద్ద నుండి రెడ్డి బావి శివాలయం వద్ద ఉన్న పంపుకు పైప్లైన్ ద్వారా గ్రామంలో నీటి సమస్య రాకుండా చూస్తామన్నారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి శ్రీహరి పాల్గొన్నారు.

డిడివో అధికారాలపై హర్షం

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మునిసిపల్ ప్రధానోపాధ్యాయుల చిరకాల కోరిక డిడివో అధికారాలు ఇవ్వడం పట్ల ఎస్టియు, యుటిఎఫ్ లోక్య నాయక్, సునీల్,గిరిబాబు,రవి,

వీరచంద్ర యాదవ్, మల్లికార్జున, రామయ్య, నూర్ భాషా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఈఓ శివరాములు, మున్సిపల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జునలకు శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానం చేశారు.

నేడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రాక



విశాలాంధ్ర - ఎమ్మిగనూరు : సిపిఐ జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఆదివారం నాడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కార్యవర్గ సభ్యులు పి .రామ చంద్రయ్య సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సిపిఐ జిల్లా నాయకత్వం ఎమ్మిగ నూరు పట్ట ణానికి రావడం జరుగుతుందని కాబట్టి సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని భారత కమ్యూ నిస్టు పార్టీ (సిపిఐ)పట్టణ కార్యదర్శి జి. రంగన్న ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాల కొనసాగించేందుకు సిపిఐ పార్టీ శ్రేణులను పోరుబాట పట్టించేందుకు సిపిఐ జిల్లా నాయకత్వం ఎమ్మిగనూరు పట్టణం లో కుర్ని కళ్యాణమండపంలో తలపెట్టిన సిపిఐ జిల్లాజనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయడానికి సిపిఐ నియోజక వర్గాలు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జనరల్ బాడీ సమా వేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు వారు పిలుపునిచ్చారు.

నేడు సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర - మంత్రాలయం : సీపీఐ జిల్లా జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలనిమంత్రాలయం సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి డి.విజయభాస్కర్ యాదవ్ విలేకరుల సమావేశంలో శనివారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ 2(ఆదివారం) ఉదయం 10 గంటలకు ఎమ్మినూరు పట్టణం కుర్ని కళ్యాణమండపం నందు (ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా) జరుగుతుంది. ఈసమావేశానికి సీపీఐరాష్ట్రకార్యదర్శికామ్రేడ్,కె.రామకృష్ణ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్, పి.రామచంద్రయ్య హాజం వుతారు. ఈ సమావేశానికి చాలా ప్రాధాన్యత ఉంది. సీపీఐ జిల్లా కార్య వర్గ సభ్యులు,జిల్లా సమితి సభ్యులు, పట్టణ, మండలసమితి కార్యదర్శులు, మండల, నియోజకవర్గ స్థాయి ప్రజాసంఘాల నాయకులు, శాఖ కార్యదర్శులు అందరు పాల్గొని జయప్రదం చేయాలని వారు అన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-హొళగుంద : మండలంలోని సులువాయి మున్నానుగుంది సమ్మతి గిరి లో జగనన్న ఇండ్ల నిర్మాణాన్ని పనులను వేగవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ కుమార్ కోరారు. జగనన్న ఇండ్ల నిర్మాణ లేవట్లను శనివారం ఆయన పరిశీలించారు. జగనన్న ఇండ్ల నిర్మాణానికి అన్ని చర్యలు తీసుకోవాలని హౌసింగ్ ఏకీ ఆదేశించారు ఇండ్ల నిర్మాణానికి స్టీల్ అన్ని వసతులు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జగనన్న ఇండ్లు నిర్మించకపోతే ఇంటి పట్టాలు రద్దు అవుతాయని అన్నారు. కార్యక్రమంలో ఎండిఓ దాసానాయక్ హౌసింగ్ ఏఈ వర్మ తహసిల్దార్ దీపా సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సీమ ప్రజలకు మాజీ సీఎం క్షమాపణ చెప్పాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : న్యాయ రాజధాని జేఏసీ ఉద్యమకారులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూర్ జయరాం డిమాండ్ చేశారు. శనివారం స్థానిక జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూల్ ఎంపి సంజీవ్ కుమార్ తో కలిసి మాట్లాదారు. చంద్రబాబు నాయుడు న్యాయవాదులను,విద్యార్థిని విద్యార్థులను, న్యాయ రాజధాని సాధన జేఏసీ సభ్యులను అసభ్యకరమైన పదజాలంతో మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. 40 ఏళ్ళ రాజకీయ అనుభవం ఉండి ఇక్కడి ప్రజల ఓట్లతోనే అందలమెక్కి శ్రీబాగ్ ఒప్పందం గురించి తెలిసి కూడా రాయలసీమ ప్రజలకు తీరని అన్యాయం చేశారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

సకాలంలో బిల్లులు మంజూరు చేస్తాం

విశాలాంధ్ర-మద్దికెర: మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు సకాలంలో బిల్లులను మంజూరు చేస్తామని ఆర్డబ్ల్యూఎస్ డీఈ ఖాన్ తెలిపారు. శనివారం మద్దికెర గ్రామంలోని జగనన్న కాలనీలో ఇల్ల నిర్మాణాలను పరిశీ లించారు. అనంతరం లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ ఇల్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వం సిమెంటు, ఇసుక,ఇనుము అందజేస్తుందని వెంటనే పనులు పూర్తి చేయాలన్నారు. ఈయన వెంట ఎంపీడీవో నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీహరి, హౌసింగ్‌కుమార్ పాల్గొన్నారు.

పొలం రిజిస్టర్ పత్రాలు పోయినవి
ఆర్. మనేష్ కుమారి (భర్త) రాజు (గూడూరు గ్రామం మండలం పోస్ట్) గూడూరు గ్రామ పరిధిలోని సర్వే నం. 162/1లో గల ఎకరా పొలంకు సంబంధించిన నా రిజిస్టర్ పత్రాలు కర్నూలు నుండి గూడూరుకు వచ్చి తహసిల్దార్ ఆఫీస్‌కు పని నిమిత్తం వెళ్తుండగా దారి మధ్యలో బ్యాగు లో నుంచి పత్రాలు పడిపోయాయి. ఎవరికైనా రిజిస్టర్ పత్రాలు దొరికి ఉంటే నాకు సమాచారం ఇవ్వగలరు. అడ్రస్ ఇంటి నెం.2/5a ABM పాలెం కాలనీ, గూడూరు
సెల్ నెంబర్: 709546 8433

పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు

విశాలాంధ్ర-కోసిగి : స్థానిక శ్రీ శక్తి భవనం నందు శనివారం ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఏపీఓ జయరాముడు అధ్యక్షతన ,పిడి.అమర్నాథ్ రెడ్డి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగులు, ప్రజలు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండలంలో ఉన్న కూలీలు వలసలకు వెళ్లకుండా స్థానికంగా చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ పరిశ్రమలకు సంబంధించి బ్యాంకారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వమే అన్ని విధాల ఆదుకుంటుందన్నారు. గ్రామాల్లోనే ఉంటూ చిన్నచిన్న పనులు చేసుకోవాల న్నారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ఖనిజ, పశు సంపద, వస్త్ర, డిమాండ్ ఆధారిత, సేవారంగా, ఆటోమొబైల్ అనుసంధాన పరిశ్రమలు , రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతిని వేగవంతం చేసేందుకు ప్రభు త్వం సింగిల్ డెస్క్ విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలోనే కోసిగి మండలం వలసల్లో మొదటి స్థానంలో ఉండటంతో ప్రత్యేకించి జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఇక్కడ సమావేశం నిర్వహిం చడం జరిగిందన్నారు. ఔత్సాహికులు ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం సోమశేఖర్ రెడ్డి, సిడి సీఎం. వెంకటనారాయణ, డైరెక్టర్ శివప్రసాద్, ఏజీఎం వెంకటరెడ్డి, ఏ పి డి సురేష్ బాబు,బ్యాంకు మేనేజర్లు అనిల్ కుమార్,శివ, ఈసీ ఉమామహేశ్వరరావు, డి ఆర్ పి.ఉరుకుందు, కేచారి ట్రస్ట్ శివకుమార్, ప్రజలు పాల్గొన్నారు.